ప్రజాశక్తి
గురువారం 31 ఆగస్టు 2023 5
శ్రీ సత్యసాయి





సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

తొలగించిన ప్రతి ఓటునూ పరిశీలించాలి

జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

తొలగించిన ప్రతి ఓటును పరిశీలన చేస్తామని జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్ అన్నారు. స్పెషల్ సమ్మర్ రివిజన్ 2024 లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం కలెక్టరేట్ లో జరిగిన సమావేశంలో జెసి మాట్లాడారు. ఇంటింటి సర్వే ఈనెల 21న పూర్తి అయిందన్నారు. అలాగే క్షేత్రస్థాయి బిఎల్ఒలు ఇంటింటికి వెళ్లి పూర్తిస్థాయిలో క్లెయిమ్స్ పరిశీలన చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలు ఓటు హక్కు కలిగిన వారికి రెండు కిలోమీటర్ల పరిధిలో ఉన్నాయని ఎంత దూరంలో ఉన్నాయనేది రాజకీయ పార్టీల నాయకులు పరిశీలన చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో జనవరి 2022 నుంచి ఆగస్టు 23వ తేదీ వరకు చనిపోయిన వారు, వలసలు వెళ్లినవారు, స్థానికంగా ఇల్లు మారిన వారి కేసులను తిరిగి రీ వెరిఫికేషన్‌పై పార్టీల నాయకులు అవగాహన ఉండాలన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్లకు ఈ విషయమై అవగాహన ఉండాలని సూచించారు. ఎక్కడైనా అర్హులైన ఓట్లు తొలగించి ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కొండయ్య, ఆర్డీవో భాగ్యరేఖ, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దారు మైముద్దీన్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి పథకం కార్మికుల సమ్మె కొనసాగింపు



అనంతపురంలో అధికారులతో చర్చలు జరుపుతున్న స్ట్రగుల్ కమిటీ సభ్యులు

ప్రజాశక్తి - అనంతపురం

సిఐటియు, ఐఎఫ్‌టియు, వైఎస్ఆర్‌టియు కార్మిక సంఘాలతో బుధవారం శ్రీ సత్య సాయి బోర్డు కార్యాలయంలో జరిగిన చర్చలు కార్మికులకు ప్రయోజనకరంగా లేని కారణంగా సమ్మెను కొనసాగించాలని స్ట్రగుల్ కమిటీ నిర్ణయించింది. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ బకాయి వేతనాలు ఇవ్వక, బోనస్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ మంజూరు చేయక ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 572 మంది తాగునీటి పథకం కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయన్నారు. కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ సక్రమంగా చెల్లించడం లేదన్నారు. ఐదుగురు కార్మికులకు 22 సంవత్సరాల నుంచి చెల్లించిన పిఎఫ్ సుమారుగా ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయలు ఎక్కడ వున్నాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఈ విషయంపై అధికారులను అడిగినప్పుడల్లా క్లియర్ చేయిస్తామని చెబుతున్నారేకాని సమస్య పరిష్కరించలేదన్నారు. సమ్మె సమస్యకు పరిష్కారం కాదని ప్రజలకు ఇబ్బంది పెట్టొద్దని కబుర్లు చెప్పే అధికారులు పరోక్షంగా కార్మికులను పస్తులుండాలని చెబుతున్నారని విమర్శించారు. కాంట్రాక్టర్ల ప్రయోజనాలు ఆలోచించడం తప్ప కార్మికుల బాధలను అధికారులు, పాలకులు అర్థం చేసుకోవడం లేదని విమర్శించారు. ఐదు నెలలు వేతనాలు ఇవ్వకపోతే కుటుంబాల పోషణ ఏ రకంగా ఉంటుందో అధికారులు ఆలోచించాలని స్ట్రగుల్ కమిటీ నాయకులు ప్రశ్నించారు. కార్మికుల హక్కులను అడిగితే నిర్బంధం పాటించడం సరైంది కాదని అన్నారు. నెలల కొద్దీ వేతనాలు ఇవ్వనికాంట్రాక్టర్ల మీద చర్యలు ఎందుకు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. బడ్జెట్ రిలీజ్ అయిందని మొత్తం వేతనాలు అందజేస్తాం మాటలు చెప్పడం తప్ప సమస్యను పరిష్కరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగిస్తామని ఈసందర్భంగా

స్ట్రగుల్ కమిటీ నాయకులతో జరిపిన చర్చలు విఫలం

స్ట్రగుల్ కమిటీ నాయకులు అధికారులకు చెప్పి సమావేశం నుంచి బయటకు వచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్, వైయస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకులు కెవి. రమణ, ఐఎఫ్‌టియు నాయకులు ఉపేంద్ర కుమార్, మూడు సంఘాల కార్మికుల నాయకులు శ్రీనివాసులు, వన్నూరప్ప, తిరుపాల్ నాయక్, గోవిందు, శంకర్, రాము, మధుసూదన్ రెడ్డి, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేంతవరకు దశలవారీగా ఆందోళనలు

మడకశిర : తాగునీటి పథకం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేంతవరకు దశలవారిగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు తెలిపారు. శ్రీరామ రెడ్డి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆర్డబ్ల్యూఎస్, శ్రీరామ రెడ్డి పథకం కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఓబులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు తీరేంతవరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్మికులకు సరిగా వేతనాలు అందించకపోవడంతో పాటు వారికి ఇవ్వాల్సిన ఉపయోగాలు కూడా ఇవ్వకుండా సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇలా అయితే కార్మికులు వారి కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తాగునీటి పథకం కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.



మడకశిరలో కార్మికులు నిర్వహిస్తున్న ఆందోళనలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు



ట్రామా కేర్‌సెంటర్‌లో టేబుల్ కింద ఉన్న పాము

ట్రామా కేర్ సెంటర్‌లో వ్యక్తికి పాము కాటు

ప్రజాశక్తి - పెనుకొండ

పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ట్రామా కేర్ సెంటర్‌లోకి బుధవారం నాగుపాము ప్రవేశించింది. గుర్తించిన సిబ్బంది సమాచారం ఇవ్వడంతో పాములు పట్టే రాజు అనే వ్యక్తి అక్కడికి చేరుకొని పామును బంధించే ప్రయత్నం చేస్తుండగా కాటు వేసింది. దీంతో అతడిని పుట్టపర్తి ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



ఎఫ్ఎంబి మాస్టర్ ప్లాన్ చూపించి వార్డు కౌన్సిలర్‌కు వివరిస్తున్న టిపిఒ రెహమాన్

ఆక్రమణ తొలగింపునకు యత్నం

ఫోన్ రావడంతో వెనుదిరిగిన అధికారులు

ప్రజాశక్తి-హిందూపురం

ఆక్రమణ తొలగింపు పేరుతో స్థానిక డిఎల్ రోడ్డులో ఉన్న లక్ష్మి వెంక్లేవ్ కాంప్లెక్స్ వద్ద తొలగింపు చర్యలను చేపట్టిన అధికారులు అర్ధాంతరంగా వెనుదిరిగారు. అభివృద్ధి పేరుతో మున్సిపల్ అధికారులు పట్టణంలోని రైల్వే రోడ్డు, డిఎల్ రోడ్డు తదితర పట్టణ అంతర్గత రహదారుల ఆక్రమణలను తొలగించి, మురుగు కాలువలు, రోడ్లు వేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా గతంలోనే డిఎల్ రోడ్డులో మార్కింగ్ వేసి, ఆక్రమణలు తొలగించి, మురుగు కాలువల నిర్మాణం చేపట్టారు. అయితే ఇంకా ఆక్రమణలు ఉన్నాయని, ఎఫ్ఎంబి, మాస్టర్ ప్లాన్ మేరకు లక్ష్మి వెంక్లేవ్ కాంప్లేక్స్ వారు ఆక్రమించుకున్నారని వారికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే మున్సిపల్ పట్టణ ప్రణాళిక అధికారులు బుధవారం జెసిబి తీసుకోచ్చి కాంప్లేక్స్ మెటికలను తొలగించారు. దీంతో కాంప్లెక్స్ యజమాని పాండు స్వామి తన వద్ద ఉన్న స్థలానికి సంబందించిన పత్రాలను చూపించి, తాము ఇంకా ఒక అడుగు రోడ్డుకు వదిలామనిమాస్టర్ ప్లాన్ మేరకు 40 అడుగుల రోడ్డు అని, మరో సారి లెక్కించాలని అధికారులను కోరారు. అయినా అధికారులు వినలేదు. చివరకు ఈ విషయాన్ని స్థల యజమాని పాండు స్వామి మున్సిపల్ వైస్ చైర్మేన్ బలరామిరెడ్డి, వార్డు కౌన్సిలర్ నాగేంద్ర బాబులకు వివరించి, న్యాయం చేయాలని కోరారు. వెంటనే వారు అక్కడికి వచ్చి మరో సారి పరిశీలన చేసి, చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అయినప్పటికి అధికారులు ఎఫ్ఎంబి, మాస్టర్ ప్లాన్ మేరకు తాము విధులు నిర్వహిస్తున్నామని తెగేసి చెప్పారు. దీంతో వైస్ చైర్మేన్, వార్డు కౌన్సిలర్ ఇద్దరు అక్కడి నుంచి వెళ్లి పోయారు. ఇది జరిగిన కొద్ది సేపటికి ఓ వ్యక్తికి ఫోన్ కాల్ వచ్చింది. ఆ పోన్‌లో మాట్లాడిన అధికారులు తొలగింపును ఆపేసి, అక్కడి నుంచి వెళ్లి పోయారు. అయితే ఫోన్‌లో మాట్లాడింది ఎవరు, ఇంతకి లక్ష్మి వెంక్లేవ్ వారు రోడ్డును ఆక్రమణ చేశారా అన్నది ప్రశ్నగా మిగిలింది. వాస్తవంగా లక్ష్మి వెంక్లేవ్ కాంప్లేక్స్ వారు ఆక్రమణ చేసి ఉంటే గతంలో ఆక్రమణ తొలగింపు సమయంలో ఎందుకు తొలగించ లేదన్న అనుమానం వ్యక్తమవుతోంది. ఇప్పుడు తొలగించాల్సి వస్తే దీంతో పాటు మరికొన్ని భవనాలు, షాపింగ్ కాంప్లేక్స్‌లను తొలగించాల్సి ఉంటుంది. అయితే వీటిని వదలి కేవలం లక్ష్మి వెంక్లేవ్ కాంప్లేక్స్ మెటికలను తొలగింపు వెనుక అధికార పార్టీ నేతల హస్తం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

నేటి కౌన్సిల్ సమావేశం సజావుగా సాగేనా..?

క్యాంపు రాజకీయం సద్దుమణిగిందా..?

ప్రజాశక్తి కదిరి అర్బన్

మున్సిపల్ చైర్ పర్సన్ పై కొనసాగుతున్న రాజకీయం, క్యాంపు రాజకీయం సద్దు మునిగిందా..? అని మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు కొన్ని రోజులు క్రితం ప్రస్తుత చైర్పర్సన్ నజిమున్నీసాను తొలగించి ఇతరులకు చైర్పర్సన్ పదవి ఇవ్వాలని 22 మంది కౌన్సిలర్లు వ్యతిరేకించిన విషయం అందరికీ తెలిసిందే. వీటిలో భాగంగానే 22 మంది కౌన్సిలర్లు క్యాంపు రాజకీయం చేసిన విషయం విదితమే. రెండు రోజులు హడావుడి చేసిన కౌన్సిలర్ల క్యాంపులో ఏమి జరిగిందో బయటికి పొక్కలేదు. కొంతమంది కౌన్సిలర్లు వారి వారి స్వార్థం కోసం లేనిపోని రాజకీయాలు సష్టించి, లబ్ధి పొందాలని ఉద్దేశముతోనే చైర్‌పర్సన్ మార్పు విధానాన్ని తెరపైకి తెచ్చారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నాలుగున్నర సంవత్సరాలు అయినంతవరకు ఎవరు, ఏమి చేసినా ఎన్ని చెప్పుకున్నా వారి ఆటలు సాగవని బహిరంగంగానే చైర్‌పర్సన్ కుటుంబ సభ్యులు వ్యతిరేక వర్గానికి సవాల్ విసిరారు. ఎమ్మెల్యే పీవీ సిద్ధారెడ్డి ఆదేశాల మేరకు నడుచుకుంటున్నామని భవిష్యత్తులో కూడా ఆయన వెంట నడుస్తామని చెబుతున్నారు. అయితే చైర్ పర్సన్ మార్పు చేయాలని ఆలోచన ఈ తెరవెనుక రాజకీయం ఎవరు సష్టించారన్న ప్రశ్న ప్రశ్నగానే మిగిలిపోయింది. ఈ నేపథ్యంలో గురువారం జరుగుతున్న మున్సిపల్ సమావేశం సజావుగా సాగేనా, మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలపై చర్చించడానికి ప్రజాప్రతినిధులు సిద్ధంగా ఉన్నారా..? అన్న వ్యాఖ్యానాలు పట్టణ ప్రజల్లో వినిపిస్తున్నాయి. కొంతమంది కౌన్సిలర్లు కూడా ఇటు క్యాంపు రాజకీయానికి పోకుండా మున్సిపల్ సమావేశంలో నిశ్శబ్దాన్ని పాటిస్తున్నారని సమాచారం. ఏది ఏమైనప్పటికీ గురువారం జరుగుతున్న మున్సిపల్ సమావేశంలో ఏ మేరకు చర్చలు జరుగుతాయో వేచి చూడాల్సుంది.



కదిరి మున్సిపల్ కార్యాలయ ముఖద్వారం

కార్డు ఫ్రేమ్ 2.0 విధానాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి-హిందూపురం

స్థిరాస్తుల క్రయవిక్రయాలకు సంబంధించి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కార్డు ఫ్రేమ్ 2.0 విధానాన్ని వెంటనే రద్దు చేయాలని దస్తావేజులేఖరుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఎపి సంక్షేమ సంఘం, రాష్ట్ర జెఎసి దస్తావేజు సంక్షేమ సంఘం స్టీరింగ్ కమిటీ సభ్యులు, డోన్ దస్తావేజులేఖరుల సంఘం, స్టాంప్ సెంటర్లు, డిటిపి ఆపరేటర్లు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ బుధవారం సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విధానం వల్ల ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేకపోగా, న్యాయపరమైన అనేక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. దస్తావేజు లేఖరులు, స్టాంప్ వెండర్లు సమిష్టి కృషితో మన ఉనికిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలతో పాటు సలహాదారులు, భవిష్యత్తు తరాలు ఇబ్బందులు పడకూడదని ముందు చూపుతో పెన్ డోన్ కార్యక్రమాన్ని చేపట్టామని, విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ దస్తావేజులేఖరులు జయరాం, ఇషాక్, రషీద్, షబ్బీర్, మన్సూర్, డిసి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న దస్తావేజు లేఖరులు

విఆర్ఎల అరెస్టు హేయం : సిఐటియు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

'జగనన్నకు చెబుదాం' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా విజయవాడకు తరలి వెళ్లిన ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల (విఆర్ఎ)ను అరెస్టు చేయడం హేయమైన చర్య అని ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి.పెద్దన్న పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టి.పెద్దన్న, నరసప్ప, సుబ్బరాయుడు, సిఐటియు జిల్లా కోశాధికారి సాంబశివ మాట్లాడుతూ సాక్షాత్తు సిఎం ఇచ్చిన హామీని అమలు చేయాలని అడిగేందుకు వెళ్లిన వారిని జగన్ ప్రభుత్వం అరెస్టు చేయడం ప్రజాస్వామ్యంలో అత్యంత దుర్మార్గమన్నారు. ఈ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ ఆఫీసుల వద్ద నిరసన తెలియజేసి కలెక్టర్లకు వినతి పత్రం ఇస్తున్నామన్నారు. అందులో భాగంగానే శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి గ్రామ రెవెన్యూ సహాయకులు నిరసన తెలియజేసి కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశామన్నారు. ఇకనైనా సిఎం జగన్ విఆర్ఎల సమస్యలను పరిష్కరించాలని, లేనిచో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు విఆర్ఎలు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.



నిరసన ర్యాలీలో పాల్గొన్న నాయకులు

ప్రజల గుండెల్లో పరిటాల రవిది చెరగని ముద్ర

వెంకటాపురంలో ఘాట్ వద్ద కుటుంబ సభ్యుల ఘన నివాళి

ప్రజాశక్తి- రామగిరి

దివంగత టిడిపి నేత, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేశారని మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో ఉన్న పరిటాల రవీంద్ర ఘాట్ వద్ద బుధవారం పెద్ద ఎత్తున రవి జయంతి సభ నిర్వహించారు. ముందుగా పరిటాల సునీత, శ్రీరామ్‌తో పాటు కుటుంబ సభ్యులు ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వందలాదిగా తరలివచ్చిన అభిమానులు ఘాట్ వద్ద నివాళులర్పించారు. అనంతరం పరిటాల సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ పరిటాల రవి బతికినన్ని రోజులు పేద ప్రజల కోసమే పరితపించారని గుర్తు చేసుకున్నారు. ఆయన పెత్తందారులు, దౌర్జన్యపరులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత పెనుకొండ, రాప్తాడు నియోజకవర్గాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేశారన్నారు, మంత్రిగా ఉన్న సమయంలో ఈ ప్రాంతం అభివృద్ధికి కృషి చేశారన్నారు. ముఖ్యంగా రైతులు వలస వెళ్లకుండా అన్ని ప్రాంతాలకు నీరు అందించాలని ఆ రోజుల్లో ఎంతో పరితపించారన్నారు ఆయన ఆశయ సాధన కోసం పరిటాల కుటుంబంతో పాటు అభిమానులు ముందుకు నడుస్తారని స్పష్టం చేశారు.



పరిటాల ఘాట్ వద్ద నాయకుల నివాళి

ధర్మవరం టౌన్ : పరిటాల రవీంద్ర జయంతి సందర్భంగా ధర్మవరం టిడిపి శ్రేణులు వెంకటాపురం తరలివెళ్లారు. అనంతరం వారు పరిటాల సునీతతో కలిసి రవీంద్ర ఘాట్ వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. వారిలో కమతం కాటమయ్య, చింతలపల్లి మహేశ్‌చౌదరి, నాగూర్ హుస్సేన్, అంబటి సనత్, రాళ్లపల్లి షరీఫ్, కొత్తపేట ఆది, చట్టా లక్ష్మీనారాయణ ఉన్నారు.

పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

డిఐజి అమ్మిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

శ్రీ సత్య సాయి జిల్లాలో ఉన్న పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలని నేరాలకు తావు లేకుండా పోలీసులు పని చేయాలని డిఐజి అమ్మిరెడ్డి పేర్కొన్నారు. బుధవారంపుట్టపర్తిలోని సాయి ఆరామం ఫంక్షన్ హాలులో జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశానికి అనంతపురం రేంజ్ డిఐజి అమ్మిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో పలు కేసులలో దోషులకు శిక్ష పడటం శుభ పరిణామం అన్నారు. తద్వారా పోలీసుల పై ప్రజలలో నమ్మకం పెరుగుతుందని చెప్పారు. పలు కేసులలో పై కోర్టులు ఇస్తున్న తీర్పులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటికి అనుగుణంగా తరువాత కేసులలో ముందుకు సాగాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. చిన్నారి స్రవంతి విషయంపై ఎస్పీ స్పందన ఫ్రెండ్లీ పోలీసు కు నిదర్శనంగా ఉందన్నారు అంతే కాకుండా పుంగనూరు ఘటనలో పూర్తిగా ఒక కన్ను పోగొట్టుకున్న రణధీర్ కు ప్రభుత్వం నుంచి త్వరగా పది లక్షల రూపాయల విలువైన చెక్కు రావడానికి ఎస్పీ మాధవరెడ్డి చిత్తూరు జిల్లా ఎస్పీ డీఏజీల కృషి చేయడం ఎంతో సంతోషించ తగ్గ విషయమని తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లోని అధికారులు అందరూ పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వీలైనంత వరకు వాటిని తగ్గించాలని అన్నారు. జాతీయ రహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పోలీస్ సిబ్బంది హైవే అథారిటీ వారితో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. ప్రధానంగా వాహన చోదకులను అప్రమత్తం చేస్తూ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న గ్రామాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలి. జాతీయ రహదారులపై ఉన్న బ్లాక్ స్పాట్స్ వద్ద చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలు, ప్రజలకి రోడ్డు ప్రమాదాలు ,మొదలైన వాటి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రౌడీ షీటర్లు పాత నేరస్తులపై నిఘా కొనసాగించాలని అనుమానాస్పద మృతి చెందిన కేసులలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని చెప్పారు. మహిళలు ,చిన్నారులపై అఘాయిత్యాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మట్కా ఎర్రచందనం , ఎన్ డి పి ఎస్ కేసులను ప్రాధాన్యతగా పరిగణించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. గోరంట్ల, కదిరి కేసులలో దోషులకు శిక్ష పడటంలో కృషి చేసిన పీపీ విద్యా పతిని డీఐజీ శాలువాతో సన్మానించారు. అనంతరం విధుల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందికి, సెబ్ సిబ్బందికి ఎస్పీ ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ విష్ణు, జిల్లా పరిధిలోని డీఎస్పీలు, ఇతర సిఐలు, ఎస్ఐలతో పాటు జిల్లా లీగల్ అడ్వైజర్ సాయి నాథ్ రెడ్డి, పీపీలు, సిబ్బంది పాల్గొన్నారు.

సత్యసాయి కార్మికుల వినూత్న నిరసన


బత్తలపల్లిలో చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలుపుతున్న సత్యసాయి కార్మికులు

ప్రజాశక్తి-బత్తలపల్లి

ఉద్యోగ భద్రతతో పాటు పలు డిమాండ్ల సాధనకై సత్యసాయి తాగునీటి పథకం కార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగింది. అందులో భాగంగా బుధవారం స్థానిక సత్యసాయి వాటర్ ట్యాంకు వద్ద కార్మికులు చెవిలో పూలు పెట్టుకుని వినూత్నరీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి పనిచేస్తున్నా ఇప్పటికీ తమకు ఉద్యోగ భద్రత లేదని, 5 నెలలుగా జీతాలు చెల్లించడం లేదని, ఇఎస్ఐ, ఈపిఎఫ్ చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సత్యసాయి కార్మికుల పట్ల యజమాన్య వైఖరిని నిరసిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా కోశాధికారి జగన్, మారుతి, మహబూబ్‌బాషా, ఓబులేసు, శంకరయ్య, అనంతయ్య, మురుగేష్, రామ్మోహన, జయరాం, సద్గురు, నరసింహులు, కేశవ, సిద్దయ్య, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : వేతనాలు చెల్లించాలని కోరుతూ సత్యసాయి తాగునీటి పథకం కార్మికులు చేపట్టిన సమ్మె ఏడవ రోజు కూడా కొనసాగింది. అందులో భాగంగా బుధవారం సత్యసాయి పంప్ హౌస్ ఎదుట చెవిలో, తలపై పూలు పెట్టుకొని, గడ్డి తింటూ నిరసన వ్యక్తం చేశారు. ఐదు నెలలుగా పెండింగ్ ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండు చేశారు. కార్యక్ర మంలో కార్మికులు చంద్ర, సూర్యనారాయణ, గోపాల్, ధర్మ, నారాయణస్వామి, మల్లయ్య, రమేష్, రాజగోపాల్‌రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ముత్యాలప్ప, మల్లి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన 'గుండుమల'

ప్రజాశక్తి-మడకశిర

టిడిపి అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి బుధవారం ఉండవల్లి వెళ్లి ఆయనను కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నియోజకవర్గంలో పార్టీ పరిస్థితుల గురించి తిప్పేస్వామిని అడిగి తెలుసుకున్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో మడకశిరలో టిడిపి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు. అలాగే ఇటీవల జరిగిన పంచాయతీ ఉప ఎన్నికల్లో మూడు వార్డులను మద్దతుదారులు కైవసం చేసుకున్న సందర్భంగా చంద్రబాబు గుండుమలతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలను అభినందించారు. ఇక గుండుమల మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ, మహాశక్తి, ఇదేం ఖర్మ రాష్ట్రానికి, రచ్చబండ, హౌస్ మ్యాపింగ్, ఓటరు వెరిఫికేషన్, ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు, తదితర పార్టీ కార్యక్రమాల గురించి అధినేతకు వివరించారు.


ఉండవల్లిలో చంద్రబాబును కలిసిన గుండుమల తిప్పేస్వామి

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

ప్రజాశక్తి-చిలమత్తూరు

మండల పరిధిలోని కోడూరు జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్.శివయ్య(29) మృతి చెందాడు. గోరంట్ల వైపు నుంచి బెంగళూరు వైపు ద్విచక్ర వాహనంలో వెళ్తున్న శివయ్య కోడూరు తోపు వద్ద జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. అతివేగంగా వచ్చి లారీని ఢీకొనడంతో లారీ చక్రాల్లో చిక్కుకొని చెల్లాచెదురు కావడంతో తల ఒకచోట, మొండెం మరో చోట పడిన దృశ్యాలు పలువురిని కలచివేశాయి. మృతుడు కర్నాటకలోని రాయలచెర్ల గ్రామానికి చెందిన వాడని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

బైక్ పైనుంచి జారిపడి మహిళ మృతి

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

ద్విచక్ర వాహనంపై నుంచి ప్రమాదవశాత్తూ జారి పడి వివాహిత మృతి చెందిన సంఘటన బుధవారం మండల పరిధిలోని కుసుమవారిపల్లి గ్రామ సమీపంలో చోటుచేసుకొంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. అముదురుకు మండలంలోని జెకె పల్లికి చెందిన సాయిలీల(30), తమ్ముడు మంజునాథ్‌తో కలిసి ద్విచక్రవాహనంపై ఓబుళదేవరచెరువు నుంచి స్వగ్రామమైన గంగాపురం బయల్దేరారు. అయితే మార్గమధ్యలో కుసుమవారిపల్లి గ్రామ సమీపంలో సాయిలీల ప్రమాదవశాత్తూ బైక్‌పై నుంచి జారి పడి మృతి చెందింది. సాయిలీల భర్త రెండేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఇపుడు సాయిలీల మృతి చెందడంతో కుమారుడు, కూతురు అనాథలయ్యారు. విషయం తెలిసిన వెంటనే ఎస్ఐ గోపి సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రి తరలించా రు. అలాగే కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆలయంలో చోరీ

హిందూపురం : రూరల్ మండల పరిధిలోని కిరికెర సమీపంలో ఉన్న ఓంశక్తి అమ్మవారి ఆలయంలో బుధవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. ఆలయ గోడకు ఉన్న ఇనుప మెష్ షీటును కోసి దొంగలు లోపలికి ప్రవేశించి, బీరువా, హుండీలను పగలగొట్టారు. అయితే ఎంత సొమ్ము దొంగలించారు, బంగారు నగలు ఎత్తుకెళ్లారా అనే విషయం విచారణలో తేలాల్సి ఉంది.

గిరిజనుల సమగ్రాభివృద్ధికి సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే శంకరనారాయణ

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

ఎపిలో గిరిజనుల సమగ్రాభి వృద్ధికి సిఎం జగన్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తు న్నారని ఎమ్మెల్యే శంకర నారాయణ పేర్కొన్నారు. మండల పరిధిలోని ముత్తరాయని తండా, వానవో లు తండా, గుంటుపల్లి తండాల్లో బుధవారం నిర్వహించిన 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా ఆయనకు వానవోలు సర్పం చి గంగులప్ప, ఉప సర్పంచి బుల్లెట్ బాబు గజమాలతో ఘనంగా స్వాగ తం పలికారు. అనంతరం ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అలాగే ప్రతి ఇంటికి ప్రభుత్వం నుంచి చేకూరిన లబ్ధిని వివరి స్తూ బుక్‌లెట్లను లబ్ధిదారుల కు అందజేశారు. వైసిపి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని తెలిపా రు. కార్యక్రమంలో ఎంపిపి ప్రమీల మూర్తి, రాజేంద్రస్వా మి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ శంకర్‌రెడ్డి, జవకుల దిన్నె సుబ్బారెడ్డి, గుంటుపల్లి ఓబుల్‌రెడ్డి, ఉగ్రరంపల్లి శీన, రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే శంకరనారాయణను గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

ప్రజల క్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

ప్రజల క్షేమమే ధ్యేయంగా జగన్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఓబుళదేవర చెరువు సచివాల యం-1 పరిధిలో బుధవారం జరిగిన గడప గడప కూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొ న్నారు. త సందర్భంగా ఆయన ప్రతి ఇంటి గడపను సందర్శించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులతో అడిగి తెలుసుకున్నారు. అక్కడక్కడ బియ్యం కార్డులు, ఇళ్లు, నివాస స్థలం, భూ సమస్యలను ఆయన దృష్టికి తేగా సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించాలని ఆదేశించారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారు నేరుగా తనను కలిస్తే పథకాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వరలక్ష్మి, తహశీల్దార్ రామ్‌నాథ్‌రెడ్డి, ఎస్ఐ గోపి, ట్రాన్స్‌కో ఎఇ రామసురారెడ్డి, ఇఒఆర్‌డి రాజశేఖర్, ఎపిఎం రమణప్ప, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ రాజునాయుడు, జడ్పిటిసి కుర్లి దామోదర్‌రెడ్డి, సర్పంచులు గోవిందు, జగన్మోహన్‌చౌదరి, చిట్వేల్ బాబాఫక్రుద్దీన్, రామచంద్రారెడ్డి, ఎంపిటిసిలు వెంకటేష్, మైనార్టీ రాష్ట్ర నాయకులు షామీర్‌బాషా, అగ్రి బోర్డు ఛైర్మన్ లక్ష్మిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు ఎద్దుల రామసుబ్బారెడ్డి, అంజనప్ప, వెంకటనారాయణ, గొల్లపల్లి వెంకటరెడ్డి, ప్రభాకర్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు


వృద్ధుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

ప్రజాధక్తి-పుట్టపర్తి రూరల్

ప్రభుత్వం రైతుల విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ డిమాండ్ చేశారు. ఆయన బుధవారం మండల పరిధిలోని కంబాలపర్తి గ్రామంలో ఎండిపోయిన వేరుశనగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనధికార విద్యుత కోతలు, లో వోల్టేజీ సమస్యలతో వ్యవసాయ మోటార్లు కాలిపోవడంతో పాటు రైతులు పంటలు నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల రైతులు కష్టపడినా పంట చేతికి దక్కుతుందనే నమ్మకం లేదన్నారు. గిట్టుబాటు ధర కల్పించలేక ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. ప్రతి విషయంలో రైతు ఒత్తిళ్లకు గురి కావాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. పంట చేతికందే సమయంలో విద్యుత్ ఓల్టేజా సమస్యతో మోటార్లు కాలిపోతున్నాయని, దీంతో రైతులకు నష్టాలు మిగులుతున్నాయని తెలిపారు. ఇకనైనా అధికారులు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి, లో ఓల్టేజీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట వెంకటప్ప నాయుడు, వెంకట్రాముడు, శ్రీనివాసులు, పాపన్న, ప్రకాష్, మహేష్, బాలాజీ, రైతులు ఉన్నారు.


ఎండిపోయిన పంటలను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

అక్రమ నిర్మాణాలను తొలగించండి

ప్రజాశక్తి-సోమందేపల్లి

స్థానిక శిరిడీనగర్‌లోని వంకలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వాటిని వెంటనే తొలగించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆ కాలనీ వాసులు బుధవారం తహశీల్దార్ సురేష్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలోని ఆముదాలకుంటకు సంబంధించిన వంకను కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టారని, తద్వారా శిరిడీ నగర్ నుంచి బయటకు వెళ్లే వర్షం నీటి ప్రవాహానికి అడ్డంకి ఏర్పడిందన్నారు. కావున అధికారులు ఈ వంకను రీసర్వే చేయించి మిగులు ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని డ్రెయినేజీ నీరు, వర్షం నీరు బయటకు కాలువలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే వంక ఆక్రమించుకొని కట్టడాలు చేపడుతున్న వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు నారాయణప్ప, శ్రీనివాసులు, అనిత, పవిత్ర, లక్ష్మీదేవి, రవి, ప్రశాంతి, హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షులు నరసింహామూర్తి, సభ్యులు పాల్గొన్నారు.

పల్లె ఉమకు నివాళి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్ : పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పల్లె రఘునాథ్ రెడ్డి భార్య పల్లె ఉమ వర్ధంతి సందర్భంగా బుధవారం ఒంపట్టణంలోని శ్రీనివాస పీజీ, డిగ్రీ, జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ముసల్‌రెడ్డి ఆధ్వర్యంలో పల్లె ఉమ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పుష్పవాహనరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.


ధర్మవరంలో పల్లె ఉమ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న శ్రీనివాస డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, తదితరులు

పెనుకొండ : పల్లె ఉమ వర్ధంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని శ్రీసత్య సాయి కళాశాలలో పల్లె ఉమ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనందరం ప్రభుత్వాసుపత్రిలో 60 మంది రోగులకు, ఆంజనేయస్వామి ఆలయం వద్ద యాచకులకు పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. ఆదిశేష రెడ్డి, ఎఒ కేశవయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్, అశోక్, చైతన్య, నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్ : నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పల్లె రఘునాథ్ రెడ్డి భార్య పల్లె ఉమ వర్ధంతి సందర్భంగా మండలం నుంచి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు అనంతపురం నగర సమీపంలోని పల్లె ఉమా ఘాట్‌ను సందర్శించి నివాళులర్పించారు. వెళ్లిన వారిలో టిడిపి మండల కన్వీనర్ విజయ్ కుమార్, శ్రీరామ్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, పుల్లప్ప, కొట్లపల్లి కంసల నారాయణస్వామి, పెడపల్లి శ్రీరామ్‌నాయక్, అంబులెన్స్ రమేష్, జగన్, పైపల్లి, రాచువారిపల్లి, వెంకటగారి పల్లి సర్పంచులు, ప్రవీణ్‌కుమార్, వెంకటప్ప, లక్ష్మీదేవి, ఓబులేసు, ఉపేంద్ర, తెలుగు యువత నాయకులు ప్రకాష్, తదితరులు ఉన్నారు.

కొత్తచెరువు : కొత్తచెరువు నుంచి టిడిపి మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, నాయకులు బోయ రాజు, డిపో భాస్కర్, కిరణ్, వెంకటేశు, సుబ్రహ్మణ్యం, సురేష్, తదితరులు తరలివెళ్లి ఆమె సమాధికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బుక్కపట్నం : మండలం నుంచి తరలిన వారిలో జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ మల్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షురాలు యశోదరాయుడు, తెలుగు మహిళా అధ్యక్షురాలు లావణ్యగౌడ్, నాయకులు వెంకటరాముడు, సుబ్బారెడ్డి, మీసాల మురళి, గంగాధర్, సంజీవరాయుడు, అబ్దుల్ వాజిద్, తెలుగు యువత నాయకులు సుధీర్, సతీష్ కుమార్, మంజు, భాస్కర్, తదితరులు ఉన్నారు.

హిందూపురం : పట్టణంలోని సప్తగిరి కళాశాల ఆవరణలో ఎంబిఎ కళాశాల ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మంజునాథ్ ఆధ్వర్యంలో పల్లె ఉమ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కొట్నూరులోని నిర్మల వృద్ధాశ్రమంలో పాలు, బ్రెడ్లు, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఒ గంగిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వివాహానికి సాయం

మడకశిర : నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి సమక్షంలో బుధవారం ఉదయం మండల పరిధిలోని మనూరు గ్రామపంచాయతీకి చెందిన పార్టీ కార్యకర్త జయప్ప కుమారుడు నారాయణప్ప వివాహానికి మాంగళ్యం, కొత్త దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, క్లస్టర్ ఇన్‌ఛార్జి నాగరాజు, నరేష్, కన్నా, ప్రధాన కార్యదర్శి రంగయ్యగౌడ్, నాగేంద్ర పాల్గొన్నారు. కార్యక్రమం లో మనూరు పంచాయతీ యూనిట్ ఇన్‌ఛార్జి లక్ష్మీపతి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తుల ఆహ్వానం

కొత్తచెరువు : జడ్పి, ఎయిడెడ్, మున్సిపల్ పాఠశాల ల్లో 8వ తరగతి చదివే విద్యార్థులు 2023లో నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకోవాలని డిఇఒ మీనాక్షి సూచించారు. కుటుం బ ఆదాయం రూ. 3.5లక్షల లోపు ఉన్న విద్యార్థులు సెప్టెంబర్ 15వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జనరల్, బిసి విద్యార్థులు రూ. వంద, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ. 50 పరీక్ష ఫీజు చెల్లించాలన్నారు. డిసెంబర్ 3వ తేదీ అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన ధ్రువపత్రాలను సెప్టెంబర్ 19లోపు డీఈవో కార్యాలయంలో అందజేయాలన్నారు.

2, 3 తేదీల్లో జాబ్‌మేళా

సోమందేపల్లి : భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2, 3 తేదీల్లో నిర్వహించే జాబ్‌మేళాను మండల నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆ యువ నేత శివశంకర్ యాదవ్ బుధవారనం ఓ ప్రకటనలో తెలిపారు. బిసివై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో విజయవాడలోని డిజిపి ఆఫీస్ ఎదురుగా ఉన్న హ్యాపీ రిసార్ట్‌లో శని,ఎ ఆదివారాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. కావున ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, బి.టెక్, ఎంసిఎ, ఎంబిఎ, తదితర నిరుద్యోగ యువతీ యువకులు హాజరవ్వాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, ఉపాధికల్పన, రైతు చైతన్యం లక్ష్యమే ధ్యేయంగా రామచంద్ర యాదవ్ పని చేస్తారని పేర్కొన్నారు.

నేటి నుంచి సబ్సిడీ ఉలవలు పంపిణీ

ఓబుళదేవరచెరువు : ఖరీఫ్ సీజన్‌లో తగినంత వర్షపాతం నమోదుకానందున ప్రభుత్వం నేటి(గురువారం) నుంచి ప్రత్యామ్నాయంగా ఉలవలను 80 శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తుందని ఎఒ ఇలియాజ్ బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉలవలు అవసరమైన రైతులు స్థానిక రైతు భరోసా కేంద్రంలో అధికారిని సంప్రదించి పొందవచ్చు అని తెలిపారు. పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 31 నుంచి సంబంధిత ఆర్‌బికె కేంద్రాల్లో పంపిణీ చేస్తారన్నారు.

విద్యార్థులకు రక్తపరీక్షలు

ముదిగుబ్బ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేంద్ర ఆదేశాల మేరకు ముదిగుబ్బ-1 సచివాలయం పరిధిలోని ఎలిమెంట్రీ స్కూల్‌లో పదేళ్ల వయసు గల 85మంది పిల్లలకు బుధవారం రక్త పరీక్షలు నిర్వహించి రక్త శాతం నమోదు చేశారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఎం.నాగరాజు, హెల్త్ సెక్రటరీ లక్ష్మీకుమారి, ఆశా కార్యకర్త సునీత, టీచర్లు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు టీ షర్టులు పంపిణీ

కదిరి టౌన్ : భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటామని డాక్టర్ బత్తల వెంకటరమణ తెలిపారు. తనకల్లు భవన నిర్మాణ కార్మికుల కష్టాలు తెలుసునని, ప్రభుత్వ గుర్తింపు కార్డుల ద్వారా ఇన్సూరెన్స్ వర్తించేలా నియోజకవర్గ వ్యాప్తంగా కార్మికుల కు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన 'జగనన్నే మా నమ్మకం' టీషర్టులను కార్మికులకు పంపిణీ చేశారు.

శ్రీజ్యోతి స్కూల్‌లో 'రక్షాబంధన్'

బత్తలపల్లి : రక్షాబంధన్ పురస్కరించు కొని బుధవారం స్థానిక శ్రీజ్యోతి హైస్కూల్‌లో చిన్నారులతో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భం గా హెచ్ఎం మిడతల లక్ష్మినారాయణ మాట్లాడు తూ అన్నా చెల్లెలు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ వేడుకలు అన్నారు. సోదరులు జీవితాం తం తమకు రక్షగా నిలవాలని సోదరీమణులు రాఖీ కడతారన్నారు. అక్కా చెల్లెళ్లకు జీవితాంతం రక్షగా ఉంటామని భరోసానివ్వడమే అసలైన రాఖీ ఉద్దేశమన్నారు. అనంతరం విద్యార్థులకు విద్యార్థిను ల చేత రాఖీలు కట్టించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ధర్మతేజ, నాగపెద్దిరాజు, శంకరయ్య, వెంకటపతి, కాటమయ్య, రమేష్, రాజశేఖర్, బాబు, ఉమ, రామలక్ష్మి, ధనలక్ష్మి, సువర్ణలక్ష్మి, పాల్గొన్నారు.


విద్యార్థులకు రాఖీ కడుతున్న విద్యార్థినులు

రహదారిని కొనసాగించండి

బత్తలపల్లి : బత్తలపల్లి నుంచి వివిధ గ్రామాలు, వ్యవసాయ పొలాలకు వెళ్లడానికి బైపాస్ రోడ్డుకి ఇరువైపులా రహదారిని కొనసాగించాలని మాజీ ఎంపిపి జక్కంపూడి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పలువురు రైతులు, గ్రామస్తులతో కలిసి ఆయన తహశీల్దార్ యుగేశ్వరీదేవికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బత్తలపల్లి మీదుగా కదిరి, అనంతపురం జాతీయ రహదారి నిర్మాణం బత్తలపల్లి నుంచి చింతలపల్లి, రాఘవంపల్లి తదితర గ్రామాలతో పాటు సుమారు 500 ఎకరాల వ్యవసాయ భూముల్లోకి వెళ్లే రహదారిపై బైపాస్ నిర్మాణం చేపట్టడంతో గతంలో ఉన్న రహదారి లేకుండా పోతుందన్నారు. గ్రామాలకు రాకపోకలు సాగించాలన్నా, వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లాలన్నా బైపాస్ రోడ్ నిర్మాణంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని కావున జాతీయ రహదారి శాఖ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బైపాస్ రోడ్డుకి ఇరువైపులా రహదారి నిర్మాణం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

సన్న కారు రైతులకు ప్రభుత్వం చేయూత

వ్యవసాయ కిట్ల పంపిణీలో ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

ప్రజాశక్తి-కదిరి టౌన్

సన్న, చిన్నకారు, సెడ్లే కులాలకు ప్రభు త్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే సిద్దా రెడ్డి పేర్కొన్నారు. రూరల్ మండలం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార సంఘం లిమిటెడ్ అనంతపురం ద్వారా వంద శాతం రాయితీతో రైతులకు విత్తనాలు, సేంద్రియ వ్యవసాయ ఉపకరణాలను ఎమ్మెల్యే సిద్ధారెడ్డి, జిల్లా అగ్రిబోర్డ్ ఛైర్మన్ అవుటాల రమణారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్ వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. వ్యవసాయ పనిముట్ల తో పాటు పంటకు చీడపీడల నుంచి రక్షణకు అవసరమైన పిచికారి మందులను సబ్సిడీ ధరతో ఆర్‌బికెల్లో అందుబాటులో ఉంచామన్నారు. ఈ రోజు నియోజకవర్గ వ్యాప్తంగా 91 మంది రైతులకు రూ. 10 వేల విలువ చేసే విత్తనాలు, సేంద్రియ వ్యవసాయానికి అవసరమయ్యే ఉపకరణాలను అందజేశామన్నారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండలానికి కనీసం 20 మంది రైతులకు ఈ కిట్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి లు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపి లు, సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేపరాల సచివాలయం తనిఖీ

గాండ్లపెంట : మండల పరిధిలోని వేపరాల గ్రామ సచివాలయాన్ని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయం పరిధిలోని సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులకు గుర్తించి అందించా లని ఆదేశించారు. వేళకు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు వెంటనే పరిష్కరించాల న్నారు. 18 ఏళ్ల పూర్తయిన యువతీ, యువకులను ఓటరుగా నమోదు చేయాలని వాలంటీర్లను ఆదేశిం చారు. ప్రభుత్వం నుంచి ఇన్సూరెన్స్ ఎంతవరకు పూర్తయిందని గృహ సారథులు, జెసిఎస్ మండల ఇన్‌ఛార్జిలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైసిపి మండల కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జెసిఎస్ రవీంద్రారెడ్డి, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు


వేపరాల సచివాలయంలో సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి-గుడిబండ

టిడిపి అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రా భివృద్ధి సాధ్యమవుతుందని మడకశిర నియోజకవర్గ పార్టీ పరిశీలకులు పార్థసారథిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని మోపురుగుండు, కెకె పాలెం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన 'భవిష్యత్తు కు గ్యారెంటీ' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మండల కన్వీనర్ మద్దనకుం టప్ప, న్యాయవాది శివకుమార్, వీరశైవ లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, మహిళా నాయకురాళ్ల కలిసి ఇంటిం టికీ వెళ్లి టిడిపి హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, టిడిపి మినీ మేనిఫెస్టో, మహాశక్తి, పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే రాబోయే ఎన్నికల్లో టిడిపిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ప్రకాష్, లక్ష్మీనరసప్ప, భీమరాజు, నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, ఐటిడిపి తాలూకా అధ్యక్షులు కాంత రాజు, డాక్టర్ సెల్ అధ్యక్షులు కృష్ణమూర్తి, పురుషోత్తం, కృష్ణప్ప, రాజేంద్ర, భోజరాజు, బసవరాజు, నరసప్ప, న్యాయవాది దివా కర్, నటరాజ్, రామచంద్ర, వెంకటరమణ, తెలుగు మహిళ అధ్యక్షురాలు కావేరి, పవిత్ర, రుద్రాణి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


టిడిపి పథకాలను వివరిస్తున్న నాయకులు, కార్యకర్తలు

అనుమతి లేని పాఠశాల సీజ్

పుట్టపర్తి రూరల్ : పుట్టపర్తిలోని సాయి నారాయణ ప్రయివేట్ పాఠశాలను బుధవారం ఎంఇఒ బి.ప్రసాద్ తనిఖీ చేసి, కోచింగ్ పేరుతో 1 నుంచి 5 వరకూ అనుమతి లేకుండా తరగతుల నిర్వహిస్తున్నట్లు గుర్తించి సీజ్ చేశారు. వెంటనే పాఠశాలను మూసివేసి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని నిర్వాహకుడు రామును హెచ్చరించారు. అనంతరం జిఇఆర్ సర్వేపై వివిధ సచివాలయాలను సందర్శించినట్లు తెలిపారు. ఎక్కువగా పెండింగ్‌లో ఉన్న సచివాలయాలు ఎనుములపల్లి-2, వివేకానంద నగర్ సచివాలయాల్లో వెల్ఫేర్ సెక్రటరీ, వార్డు అడ్మిన్లతో చర్చించి వాలంటీర్ సందేహాలను నివృత్తి చేస్తూ జిఇఆర్ వంద శాతం చేయాలన్నారు. వాలంటీర్లు అందరూ గ్రీన్ బ్రిడ్జ్ పొందాలని ఎంఇఒ సుచించారు.

బాధిత కుటుంబాలకు సవిత పరామర్శ

రొద్దం : మండల పరిధిలోని రొద్దకంపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు నారాయణ కుమారుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకొంటుండగా బుధవారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ ఆ గ్రామం వెళ్లి పరామర్శించి ఆర్థికసాయం అందజేసారు. అలాగే ఆర్.కొట్టాల గ్రామానికి చెందిన జానకి ఇటీవల గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది తర్వాత ఇంట్లో విశ్రాంతి తీసుకొన్తుండగా ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం తురకలాపట్నంలో టిడిపి కార్యకర్త నాగప్ప అనారోగ్యంతో మరణించగా ఆయన ఇంటికి వెళ్లి మృతదేహాన్ని సంద ర్శించి నివాళు లు అర్పించారు. అలాగే ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆమె వెంట నాయకులు మాధవనాయుడు, చంద్రమౌళి, వెంకటస్వామి, ఆంజనేయులు, బిసి సెల్ జిల్లా కార్యదర్శి నీరుగంటి వీరాంజనేయులు, తిరుపాల్‌నాయుడు, కిష్టప్ప, పురుషోత్తం నాయుడు, సుబ్బరాయుడు, మోపర్లపల్లి లింగప్ప, ధర్మతేజ, కుర్లపల్లి మౌలాలి, మారుతిరెడ్డి చాకలి రామంజి, కదిరప్ప, వడ్డీ వెంకటేష్, తదితరులు ఉన్నారు.

సర్వే వేగవంతం చేయాలి : మున్సిపల్ కమిషనర్

హిందూపురం : మున్సిపాలిటీ పరిధిలో జనరల్ ఎన్‌రోల్‌మెంట్ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని సచివాలయ విద్యా కార్యదర్శులు, సిఆర్‌పిలను మున్సినల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ ఆదేశించారు. కమిషనర్ బుధవారం తన ఛాంబర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో జిల్లాలో హిందూపురం వెనుబడి ఉందని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యదర్శులు వారి సచివాలయ పరిధిలో 18 ఏళ్ల లోపు వారు, 10వ తరగతి పూర్తి చేసిన వారు, ఫెయిల్ అయిన వారు, చదువు లేని వారు ఎంత మంది ఉన్నారు, తదితర వివరాలతో కూడిన సర్వేను సమగ్రంగా వెంటనే పూర్తి చేయాలన్నారు. సర్వేలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎంఇఒలు గంగప్ప, ప్రసన్నలక్ష్మి, సిఆర్‌పిలు, విద్యా కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతు సంఘాలకు చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్లు

పుట్టపర్తి అర్బన్ : వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం, కరువు నివారణ పథకం కింద ఏర్పాటు చేసిన ఏడు రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు 28 చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరైనట్లు జిల్లా వ్యవసాయ అధికారి వైవి సుబ్బారావు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం కింద కనగానిపల్లి, తలపుల, తనకల్లు, రామగిరి, అగళి, రొద్దం, మడకశిర మండలాల రైతు ఉత్పత్తిదారు ల సంఘాల ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్ సమీక్షించారన్నారు. ఈ యూనిట్లకు 50 శాతం రాయితీతో రూ. 2 లక్షలకు మించకుండా ఆయా సంఘాలకు సహాయం అందుతుందన్నారు. చిరుధాన్యా ల సాగులో భాగంగా ప్రభుత్వం రైతులకు తగిన ప్రోత్సాహం అందిస్తోందని, రైతులు ఉత్పత్తి సంఘాలు ఈ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని జెసి సూచించారు.

ఏకరూప దుస్తులు పంపిణీ

హిందూపురం : పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం దాత నాగరాజు సహాయంతో విద్యార్థులకు ఏక రూప దుస్తులను కళాశాల ప్రిన్సిపల్ మురళీ మోహన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాలలో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తులు అవసరమని, పట్టణంలోని రోజా శిల్క్స్ అధినేత నాగరాజుకు తెలిపిన వెంటనే ఆయన స్పందించి రూ. 29వేల విలువ చేసే దుస్తులను కళాశాలకు అందించారన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రభాకర్, అనురాధ, సీబ, విజయలక్ష్మి, గోవిందప్ప, తదితరులు పాల్గొన్నారు.


ఎస్‌పి నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న నరేష్

'పురం' పోలీసులకు ఎస్‌పి ప్రశంసలు

హిందూపురం : పట్టణంలోని చైతన్య నగర్‌లో జరిగిన ఓ చోరీ కేసును ఛేదించడంలో చాకచక్యం ప్రదర్శించిన హిందూపు రం పోలీసులను ఎస్‌పి మాధవరెడ్డి అభినందించారు. ఈ మేరకు బుధవారం పుట్టపర్తిలో వన్‌టౌన్ ఎస్ఐ హారూన్‌బాషా, పోలీసు లు వెంకట్రామిరెడ్డి, నరేష్‌లను అభినందించి, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఇలాగే అన్ని కేసుల్లో చాకచక్యంగా వ్యవహరించి, స్టేషన్ వచ్చే వారికి నాణ్యమైన సేవలు అందించాలని వారికి సూచించారు.

నేడు 'పురం' కౌన్సిల్ సమావేశం

హిందూపురం : హిందూపురం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం గురువారం(నేడు) ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఛైర్‌పర్సన్ ఇంద్రజ బుధవారం తెలిపారు. ఈ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ మెంబర్లు, మున్సిపల్ అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ మీట్

ధర్మవరం టౌన్ : పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో గురువారం(నేడు) ఉద యం 11 గంటలకు పురపాలక సంఘం సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, కమిషనర్ బండి శేషన్న బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు.

ఉపాధి అవకాశాలు

పుట్టపర్తి అర్బన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తం గా నిర్వహిస్తున్న ఉన్నతి పథకం ద్వారా యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకా శాలు కల్పిస్తామని జాబ్ కోఆర్డినేటర్ ఆంజనేయులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉపాధి హామీ లో వంద రోజులు పని చేసిన కుటుంబాల్లోని యువ తీ, యువకులకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఇంటర్ పాస్ డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయిన వారికి ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. శిక్షణ సమయంలో ఉచిత భోజన వసతి సౌకర్యంతో పాటు స్టైఫండ్ ఇస్తామన్నారు. మరిన్ని వివరాలకు 96408 9337కు ఫోన్ చేయాలన్నారు.

భక్తిశ్రద్ధలతో గిరిప్రదక్షిణ

పుట్టపర్తి క్రైమ్ : పట్టణంలో బుధవారం సత్యసాయి గిరి ప్రదక్షిణ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక గణేష్ గేట్ నుంచి గోకులం, ఎనుములపల్లి సర్కిల్, ఎద్దులకొండ, పెద్ద కమ్మవారిపల్లి చింత తోపు మీదుగా 7 కి.మీ ఈ ప్రదక్షిణ సాగింది.

NAME CHANGE

I, Makandar Munthaj Begam W/O M. Showkath Ali Khan, Door No: 3/37 Gadang Vidi, Penukonda Town, Sri Satya Sai Dist, AP, do here by state as follows, My name wrongly mentioned as MAKANDAR MUTANZ BEGUM in my Passport bearing No J1218968, My name is Makandar Munthaj Begam. From now I may be called as Makandar Munthaj Begam, instead of MAKANDAR MUTANZ BEGUM.